# 'పద' త్రయమ్

మల్లాది సూరిబాబు

విరించి యిల్లాలుకు భర్త మీద వల్లమాలినంత కోపం వచ్చింది. "చేస్తున్న బ్రహ్మకార్యం చాలు కాని. ఇంతటితో కట్టిపెట్టి బయలుదేరండి! ఇప్పటికే చాలా అలశ్యమయింది. అందరూ మనకోసం ఎదురు చూస్తూ వుంటారు" అంటూ హెచ్చరిక చేసింది.

బ్రహ్మదేముడు కూర్చున్న చోటునుంచి కదల లేదు. చేస్తున్నపని ఆపలేదు. ఇల్లాలివంక కన్నెత్తి చూడలేదు.

శ్రీవాణికి అరికాలు మంట నెత్తికి వచ్చింది. అంశమారి, మహిషాసుర మర్ధని అంత రోషం వచ్చింది. ఒక్క అడుగు ముందుకు వేసింది ఏదో చెప్పబోయింది.

సృష్టికర్త తను చేస్తున్నపని క్షణ కాలం ఆపి ఆ చదువుల సరస్వతి వంక చూశాడు. నాలుగు ముఖాలు నాలుగు దిక్కులా చిరునవ్వులు నవ్వాయి.

"నీ రూపు తెలుపు.
నీ హంస తెలుపు
నీ హస్త పుస్తకము తెలుపు....."

అని రాగ యుక్తంగా అంటూ వుంటె, ఇల్లాలు వదనంలో దరహాసం, అంతలోనే కొంటెతనం దోబూచులాడింది చిరునవ్వుగా శ్రీవారి వంక చూస్తూ "నారద తుంబురులకు మీరు పోటీ వస్తే ఎట్లా? సుస్వరంగా పలికేదే సంగీతం తెలుసా?" అని అంది.

ఆ మాటతో బ్రహ్మగారి - వాణి మూగబోయింది. పాట ఆగిపోయింది నాలుగు ముఖాలు చిన్న బోయాయి. కాని అంతలోనే తెప్పరిల్లుకుని

"నువ్వు అనవసరంగా ఖంగారు పడుతున్నావు.... కలియుగంలో. అందులో భూలోకంలో - ఇటువంటి కార్యక్రమాలు. సకాలంలో ప్రారంభం కావు! ముఖ్య అతిధి అందరికంటె ముందుగా రావడం సభ మర్యాద కాదు. ఒక అడుగు ఆలశ్యంగా వెళ్ళడమే అందరికి క్షేమం!"

ఎంత ఆలశ్యంగా వెడితే మంచిది?

అది కార్యక్రమాన్ని బట్టి ఉంటుంది! మన మొక ఘడియ కాలం ఆగి వెడదాము. ఈ లోపల. యీనాటి మానవ సృష్టి కార్యక్రమం 'కోటా' కూడా పూర్తి అవుతుంది!

ఆవిడ ఒక్క అడుగు ముందుకు వచ్చి, ఆజీవుడి వంక చూసింది. అప్రయత్నంగా ఆవిడ హృదయంలోంచి, దేవ భాషలో - మూడు వాక్యాలు వెలుపలికి వచ్చాయి.

ముఖంలో. ఎంత కళ వుంది!




ఎంత అందంగా ఉన్నాడు!!

ఎంత అదృష్టవంతుడు !!!

బ్రహ్మ ముఖం నుంచి నిట్టూర్పు వెలువడింది. కుంచె తీసుకుని ఆజీవుడి నుదుటి మీద మూడు మాటలు వ్రాశాడు. సరస్వతి ఆయనవంక ఆశ్చర్యంగా చూసి "ఇది బ్రహ్మ లిపి కాదే" అని అంది. బ్రహ్మ ముఖంలో సంతోషం లేదు. నెమ్మదిగా సమాధానం చెప్పాడు.

మిగతా యుగాలలో జన్మించిన వ్యక్తులు యజ్ఞ యాగాది క్రతువులు, నిత్య సంధ్యా అనుష్టానాలతో సర్వ శక్తి మంతులై - బ్రహ్మ వ్రాసిన రాతను తేలికగా అర్ధం చేసుకుని ఆప్రకారంగా జీవించేవారు - కాని కలియుగంలోని యీ అన్నగత ప్రాణులకు - ఉదరపోషణార్ధం బహుకృత వేషం వేసే యీ అల్ప ఆయుర్దాయ ప్రాణులకు యజ్ఞ యాగాదులకు, సంధ్యా అనుష్టానాలకు సమయం ఎక్కడ? ఇతరుల తలవ్రాతలు మార్చడానికి అనుక్షణం తాపత్రయ పడె యీ మానవులకి బ్రహ్మ రాత చదవగల శక్తి ఎక్కడ? అందుకనే వారి వారి మాతృ భాషలలో రాస్తున్నాను....." అని అంటూంటె హంస విసుగుగా రెక్కలు రెప రెపలాడించింది.

ఆ శబ్దానికి అర్ధం "బ్రహ్మగారు - ఉపన్యాసం ఆపండి అమ్మగారికి ఆలశ్యం అవుతోంది.



"బయలుదేరండి."

హంస మాటలు. ఈ పరమ హంసలు విన్నారు. లిప్త కాలంలో దివి నుండి భువికి సాగిపోయారు.

చిత్ర గుప్తుడు తన చిట్టాలో ఒక క్రొత్త పేరు రాశాడు.

"పర బ్రహ్మ శాస్త్రి!"

ఆ క్షణంలో ఆంధ్రదేశంలో ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబీకుడు రామచంద్రయ్యగారి యింట్లో పిడుగు పడ్డంత నిశ్శబ్దం!

ఇల్లాలి హృదయంలో ఆనందం, సిగ్గు, మనస్సులో సంకోచం, భయం, ఏదో చెప్పలేని ఆందోళన!

నాలుగు మాసాల అనంతరం - ఇంటికి వచ్చిన భర్తతో ఏకాంతంలో గోముగా చెప్పింది.

ఈ రోజు లేడీ డాక్టరు దగ్గరకు వెళ్ళాను.

"ఎందుకు ఏమొచ్చింది! బాగానే వున్నావుగా?" అని చిరాకుగా అన్నాడు.

ఇల్లాలి హృదయంలో ఆనందం లుప్తమైయింది. భయం వేసింది.

"బెల్లం కొట్టిన రాయిలాగా మాట్లాడవేం? ఆవిడ ఏమి చెప్పింది?

నాకు యిప్పుడు అయిదోనెల అని చెప్పింది.

ఈ మాటలకు ఆ మానవుడు సంబర పడలేదు. ఇల్లాలిని దగ్గరకు తీసుకోలేదు. నరసింహావతారం ఎత్తి.

"ఈ సంసారం యీదటం నావల్ల కాదు! ఉన్న వాళ్ళు చాలు యీ బిడ్డ మనకు వద్దు. అబార్షన్ చేయించుకో!"

సుశీలమ్మగారు భయపడుతూనే చెప్పింది "ఆ విషయం డాక్టరుగారితో చెప్పానండి - ఇప్పుడు వీలు కాదు. తల్లి ప్రాణానికి ప్రమాదం అని అన్నారండి."

ఆయన ఏదో చెప్పబోయాడు కోపంతో రంకెలు వేద్దామనుకున్నాడు. ఇంతకాలం తనతో జీవితాన్ని పంచుకుని. సుఖాలకన్నా, కష్టాలే ఎక్కువ భరించిన ఆ మాతృ మూర్తి వంక చూశాడు. చితికిపోయిన చిరిగి పోయిన ఆదైన మూర్తి వంక చూశాడు.

కోపం తాటాకు మంటలాగే చల్లారి పోయింది.

"ఈ బిడ్డను ఎల్లా పెంచుతావో ఏమో! నువ్వు చూపుకోవలసిందే నా వల్ల కాదు" అని అన్నాడు.

ఆచూలాలికి కన్నీళ్ళే సూడిదలయ్యాయి. ప్రక్కయింటి పిన్నిగారు, ఎదురింటి మామ్మగారి ధర్మమా అని గండం గడిచి బయటపడ్డది.

పరబ్రహ్మం పుట్టాడు.

ఈ మధ్య కాలంలో యింత అందమైన, బలమైన పిల్లవాడిని చూడ లేదని, ఆతల్లిని ఆబాల గోపాలం ఏకగ్రీవంగా అభినందించారు. ఆ పసివాడిని మనసార దీవించారు.

కొనవలసిన పాల డబ్బాలు లెక్క వేసుకుంటూ ఇంటి యజమాని పెదవి విప్పలేదు. చిరునవ్వుతో యిల్లాలిని పలుకరించలేదు.

మిగతా పిల్లలకి యీ పసివాడు తమ సాటి వాడుగా కనిపించలేదు.

బారసాల లేదు అన్నప్రాశన అసలే లేదు. అక్షరాభ్యాసం విషయం అడగనే అక్కర్లేదు.

పెద్దన్నయ్య పగిలిపోయిన పలక - చిన్న అన్నయ్యకు పొట్టి అయిన చొక్కా వేసుకుని - తనంతట తాను బడికి వెళ్ళాడు.

ఇంటికి తిరిగి వచ్చేసరికి పిల్లవాడు కనపడలేదని తల్లి ఆందోళన చెందుతూ - వెతకి తీసుకు రావలసిందని భర్తను బ్రతిమాలుతోంది.


పిల్లవాడిని చూడగానే తండ్రి అడిగిన ప్రశ్న

ఇంతసేపూ ఎక్కడ చచ్చావు?

పరబ్రహ్మం దగ్గర నుంచి - స్పష్టంగా ధైర్యంగా సమాధానం వచ్చింది.

"బడికి వెళ్ళాను"

అమ్మ కళ్ళలో ఆనందం కనిపించింది! పిల్లవాడిని దగ్గరకు తీసుకుని నెమ్మదిగా అడిగింది.



## బర్త్‌డే స్పెషల్

దాసరి పుట్టిన్రోజు మే నాలుగున ఆడంబరంగా జరుగుతూ ఉంటుంది. అయితే ఈ సంవత్సరం మరింత ఆడంబరంగా జరిగిందనే చెప్పి తీరాలి. మొదటిది 'దాసరి' ఎం.పి. పదవి. వాతావరణం అంతా రాజకీయరంగు దట్టంగా పులుముకుంది. రెండవది 'దాసరి ఉదయం దినపత్రిక' ఆవిర్భావం. త్వరలో దాసరి ఉదయం రాబోతుందని తెలిసి పలకరింపుకి పనికొస్తుందేమో అన్న ఆశతో మనవాళ్ళు మరికొందరు. ఏదిఏమయినా హనుమంతుడి ముందు కుప్పిగంతులా? దాసరి ముందు ట్రిక్కులా? అంటూ అక్కడికొచ్చిన వారిలో మూతులు కొరుక్కున్నవారు లేకపోలేదు.

బడిలో ఏమి నేర్చారు?

పాట నేర్చారు, వచ్చేసింది. పాడనా? అని పరబ్రహ్మాం అడిగాడు.

పాట? పాడు వింటాను.

పరబ్రహ్మాం పాట పాడటం మొదలు పెట్టాడు.

"ఉదయతి సూర్యః రజనీ జాతే !
వికసతి పుష్పం పవనో ఆతే
ప్రసరతి గంధః గుంజతి భృంగః
ఉదయాకాశే అభినవరంగః !

అమ్మ ఆశ్చర్యంగా బిడ్డవంక చూస్తోంది.... తండ్రి ఏదో పెడసరంగా అనబోయాడు ఇంతకాలం మౌనంగా ఉన్న ఆసహన శాంతమూర్తి ఈనాడు భర్తని శాసించింది.

"నా బిడ్డను ఏమీ అనవద్దు."

ఇన్నేళ్ళ కాపురంలో యిల్లాలిని యీ రూపంలో ఎన్నడూ చూడని వ్యక్తి భయంతో ఆశ్చర్యంతో ఒక్క అడుగు వెనక్కి వేశాడు.

'నువ్వు నీ బిడ్డ ఏం చేసుకుంటారో - మీ యిష్టం! నేనే పరాయివాడిని! మిమ్మల్ని అనవలసిన అవసరం నాకేమిటే" అంటూ అక్కడ నుంచి బయటకు వెళ్ళిపోయాడు.

కాలం ఎవరి కోసం ఆగలేదు. తన దారిని అది ముందుకు సాగిపోయింది.

తనని ఏనాడు పట్టించుకోని తండ్రి యీనాడు లేడు. అను క్షణం, అహర్నిశలు తన కోసం అలమటించిన తల్లి లేదు. తోడ బుట్టిన వాళ్ళు ఎక్కడ ఉన్నారో ఏం చేస్తున్నారో తెలియదు.

తెలిసినదల్లా తనకు యింతకాలం ఆశ్రయమిచ్చి సకల శాస్త్రాలలో నిష్ణాతుడిని చేసిన గురువుగారికి - గురుపత్నికి తన కారణంగా యీనాడు షష్టాష్టకంగా ఉంది.

'పిల్లవాడు గుణవంతుడు, సుందరుడు, ఏకసంతాగ్రాహి, విద్వాంసుడు.... నాకు అన్ని విధాల తగిన అల్లుడు... ఎట్టి సందర్భంలో తిరస్కరించవలసిన సంబంధం కాదు" ఇది గురువుగారి అభిప్రాయం.

"ఇల్లు వాకిలి లేని అనాధకు. దిక్కు మొక్కూ లేని వాడికి నా కంఠంలో ప్రాణం వుండగా నా కూతురిని యివ్వడానికి నేను అంగీకరించను" అని గురు పత్ని నిర్ణయం.

"అందగాడె, విద్వాంసుడె, కాని దరిద్రుడు. మా పంచన బ్రతుకుతున్నవాడు దరిద్రుడిని నేను వివాహం చేసుకోను!" ఇది పెండ్లి కుమార్తె నిర్ణయం దానికి తిరుగులేదు.

పరబ్రహ్మాం మౌనంగా ఆ ముగ్గురి వంక చూశాడు. మనస్సులో వెయ్యి ప్రశ్నలు వచ్చాయి.

నిలువ నీడలేని తనకు ఆశ్రయమిచ్చి - తనకు సర్వశాస్త్రాలలో ముఖ్యంగా శిల్ప శాస్త్రంలో నిష్ణాతుడిని చేసిన గురువుగారు ఒక వంక!

ఆకలితో పాటు - తనలోని సంగీత పిపాసకు దోహదం చేసి యీ గంధర్వ విద్యలో తనను సాటిలేని మేటి మొనగాడిని చేసిన గురుపత్ని యింకొక ప్రక్కన

అనుక్షణం తన ప్రతిభను - పదిమందికి సగర్వంగా చెప్పి మురిసిపోయే గురు పుత్రిక యింకొక ప్రక్కన!

నిన్నటిదాకా వీరంతా తన ఆత్మీయులే, కాని ఎందుకని అకస్మాత్తుగా వీరందరికి తన మీద యింత ద్వేషం, కోపం, చులకన.

తను ఆనాడు - యీనాడు ఒంటరి వాడు - ఎవ్వరికి ఏమీ కాని వాడు! తన జీవితంలో అంతః సంఘర్షణ అంతా వైరుధ్యమే.

శిల్పిగా ఉద్యోగం అర్ధిస్తే - కూని రాగాల వాళ్ళు మాకు అక్కర్లేదని అన్నారు.

సంగీత ఆచార్యుడుగా ప్రయత్నించేస్తే రాళ్ళ మధ్య బ్రతికే వాళ్ళు మాకు వద్దు అని నిరాకరించారు.

అప్పుడు మనస్సును మధనం చేసిన ప్రశ్న

నా జీవితం ఎందుకిలా జరుగుతోంది.

ఆ నగరానికి ధర్మ ప్రచారానికి వచ్చిన పీఠాధిపతులని యిదే ప్రశ్న సవినయంగా వేశాడు!


"నేను ఎవరిని? నా బ్రతుకు ఎందుకు యిలా అవుతోంది?" పీఠాధిపతి, పరివ్రాజక, పరమాచార్యులవారు యీ ప్రశ్న శ్రద్ధగా విన్నారు అమృతం నిండిన కనులతో ఆయన వంక చూశాడు. దగ్గరకు రమ్మని సైగ చేశారు. ఉచిత ఆసనం చూపించారు.

పరబ్రహ్మాం అంజలి ఘటించి స్వామి వారి సమీక్షంలో కూర్చున్నాడు.

స్వాములవారి కనుసన్నలలో మెలిగే సిబ్బంది, అప్పుడే ఆలయం నుంచి వచ్చిన పూలమాల బంగారు పువ్వులు అల్లిన పండిత శాలువా వెండి పళ్ళెంలో తీసుకువచ్చారు.

పీఠాధిపతులు స్వయంగా శాలువ కప్పారు. మెడలో పూలమాల వేశారు అక్షింతలు శిరస్సున ఉంచి ఆశీర్వదించారు.

పరబ్రహ్మాం ఆనందంతో ఆశ్చర్యంతో మూగ బోయాడు.



స్వర్గంలో ఉన్న అమ్మ మనస్సులో మెదిలింది. ఈనాడు ఆవిడ యిక్కడ వుంటె ఎంత సంతోషించేదో అంత ఆనందంలోను కంఠం గద్గదమైయింది. కన్నీరు ఆగటం లేదు.

స్వామి వారి హస్తం యితని శిరస్సుపై ఉంచారు. తన నుదుటి వంక చూశారు. అంతలోనే అంతర్ముఖులైయ్యారు. అప్రయత్నంగా నోటి వెంట మూడు మాటలు వెలువడ్డాయి.

"కాదు - వద్దు - లేదు"

పరబ్రహ్మం "ఏమంటున్నారు స్వామి" అని అడిగాడు.

సృష్టికర్త నీ నుదుట వ్రాసిన మాటలు చదువుతున్నాను"

ఈ మాటల అర్థమేమిటి?

"యోగ జాతకము కాదు - భవబంధాలు వద్దు. మరు జన్మలేదు." అంటె కర్మ శేషము, రవ్వంత మిగిలి దాని పరిహారం కోసమే యీ జన్మ. అందుకనే నీ జీవితం అందరి జీవితంలాగా లేదు. ఉండదు కూడా.... అందుకనే నీవు అందరూ కావాలనుకున్నా నిన్ను కావాలని ఎవ్వరు కోరుకోలేదు. వారికి నీ మీద ద్వేషం లేదు. గౌరవం వుంది." అని స్వాములవారు అన్నారు.

'కాని ఎవ్వరికి ప్రేమ లేదు.' అని పరబ్రహ్మం బాధతో అన్నాడు.

స్వాములవారు చిరునవ్వు నవ్వారు.

"లోకం యోగులని గౌరవిస్తుంది! పూజిస్తుంది కాని ప్రేమించదు. నీ విషయంలో కూడా అదే జరిగింది. నిన్ను గౌరవించిన వారు నిన్ను ప్రేమించాలని కోరుకోవడమే నీ జీవితంలో దుఃఖానికి కారణం."

పరబ్రహ్మానికి మనస్సు తేలిక అయింది. దుఃఖం దూరమైయింది. మనస్సు వేసిన బొమ్మలను మనస్సే చెరిపి వేసింది. ఆకారణంగా ఆనందం కలుగుతోంది.

"ఈ శేష జీవితంలో నా కర్తవ్యం" అని అడిగాడు.

స్వాముల వారు ఆశీర్వదిస్తూ "అశాశ్వతమైన దాని నుంచి శాశ్వతమైన దానిని సృష్టించు."

రూపధ్యాన రత్నావళికి ప్రాణం పొయ్యి. నువ్వు చెక్కిన దేవతా మూర్తులని చూస్తుంటె మైమరిపించే గానం వినిపించాలి.

నువ్వు ఆలపించే గానంలో దేవతా మూర్తులు రూపాలు కనిపించాలి.

శిల్పంలో గానాన్ని - గానంలో శిల్పాన్ని సృష్టించు."

పరబ్రహ్మం ఒక్క క్షణం తటపటాయించి చివరగా ఒక్క ప్రశ్నవేశాడు.

"నేను బ్రహ్మను కాను. మయుడిని కాను. సామాన్య మానవుడిని యీ పనులు నాకు సాధ్యమా?"

స్వాములవారు చిరునవ్వు నవ్వలేదు.... గంభీరంగానే అన్నారు.

"నీవు సామాన్య మానవుడివి కాదు"

"అయితే ఎవరిని"

స్వాములవారు అనంతంలోకి చూస్తూ అంజలి ఘటియించి "తత్త్వమసి!" అని అన్నారు.

పరబ్రహ్మం హృదయంలో వెయ్యి వీణలు మ్రోగుతున్నాయి. కన్నుల ముందు అనేక శిల్ప ఖండాలు కదలాడుతున్నాయి.

వెయ్యి స్థంభాల మండపానికి మనస్సులోనే శంఖుస్థాపన జరిగింది.

దివిలోని దేవతలు తథాస్తు! అని అన్నారు.

## యువత సంయమనంతో ఎయిడ్స్ అదుపు



నేటి వర్తమాన ప్రపంచానికి పెనుముప్పుగా పరిణమించిన ఎయిడ్స్ వ్యాధిని చాలా సులువైన, చవకైన విధానాలను అవలంబించడం ద్వారా అదుపు చేయవచ్చును. ఇటీవలి కాలంలో శాస్త్ర, సాంకేతిక రంగాలలో సాధించిన అద్భుతమైన ప్రగతి మూలంగా ప్రపంచంలోని అన్ని రకాల సంస్కృతులనూ తెలుసుకోవడం మూలంగా యువతపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. అభివృద్ధి చెందిన పాశ్చాత్య సంస్కృతిలోని లైంగిక స్వేచ్ఛ తదితర అంశాలు మన యువతలోనూ ఆసక్తిని రేకెత్తించి, ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సహజంగానే యౌవనపు ప్రాంగణంలో వున్న వారిలో సెక్సుపట్ల ఉత్సకత పెరిగిపోతోంది. ఉన్నత జీవన ప్రమాణా లతో వుండే సంపన్న దేశాలలో వివిధ వ్యాధులు బాగా తక్కువగా వుంటాయి. అంతేకాక అక్కడి యువతకు లైంగిక వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోగల విజ్ఞానంతోపాటు, సాధన సంపత్తీ అందుబాటులో వుంటాయి. అందువల్లనే తొలి నాళ్లలో పూర్తిగా సంపన్నదేశాల వ్యాధిగా పరిగణించ బడిన ఎయిడ్సువ్యాధి ప్రస్తుతం అక్కడ బాగా అదుపులోనికి వచ్చింది. ఇదే సమయంలో వర్ధమాన, పేద దేశాలలో ఎయిడ్స్వ్యాధి అనూహ్యమైనవేగంతో వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఏటా దాదాపు 60 లక్షల మందికి ఎయిడ్స్ వ్యాధికి దారితీసి హెచ్.ఐ.వి. క్రిమి సోకుతోంది. వారిలో దాదాపు సగంమందికి పైగా 24 సంవత్సరాల లోపు వయసువారే కావడం దురదృష్టకరం. సహజంగా యుక్తవయసులో వుండే లైంగిక అలజడులకుతోడు పాశ్చాత్య స్వేచ్ఛా వాతావరణాన్ని గమనించి, ప్రయోగశీలతతో వుండే యువత పెళ్లికి ముందే సెక్సులో పాల్గొనే ధోరణి పెరిగిపోతున్నది. అవగాహనలేమితో సంయమనం కోల్పోయిన యువత యొక్క యీ ధోరణితో ఆఫ్రికా ఖండంలో సహారా ఎడారికి దక్షిణాన వున్న బోట్స్వానా, జింబాబ్వే, జైరే, దక్షిణాఫ్రికా, స్వాజిలాండ్ వంటి దేశాలలో 10 నుండి 35 శాతం మందికి హెచ్.ఐ.వి. క్రిమి సోకి అనారోగ్యం పాలయ్యారు. కష్టించి పనిచేసి ఉత్పత్తిని పెంచి దేశ ఆర్థికాభివృద్ధికి కారణ మైన 'శ్రామికతరం' యిలా నిస్తేజం కావడంతో ఆయా దేశాలు ఆర్థికంగా కోలుకోలేని విధంగా దివాళా తీసిపోయాయి. మనదేశంలో ప్రస్తుతం హెచ్.ఐ.వి. క్రిమి విపరీతమైన వేగంతో వ్యాపిస్తోంది. ఈ క్రిమి ప్రత్యేక లక్షణాల రీత్యా యిది సోకిన వారు చాలా సంవత్సరాలవరకు మామూలు ఆరోగ్యంతోనే వుంటారు. తదుపరి వివిధానేక సాంక్రమిక వ్యాధుల బారిన పడతారు. అందు వల్లనే ప్రస్తుతం మన సమాజంలో హెచ్.ఐ.వి. చాపకిందనీరులా విస్తృతంగా వ్యాపిస్తూ వున్నప్పటికి ఆ విషయాన్ని చాలామంది గుర్తించడంలేదు. అందువల్ల యిప్పుడే యువత ఎయిడ్స్ వ్యాధి సృష్టించనున్న బీభత్సాన్ని గుర్తించి తీవ్రంగా స్పందించాలి. హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ అదుపును సామాజిక బాధ్యతగా గుర్తెరిగి, దీని అదుపునకు శక్తివంచన లేకుండా కృషి చెయ్యాలి. యువత సంయమనంతో వ్యవహరించి వివాహానికి ముందే సెక్సు అనుభవం పొందాలనే కోరికను అదుపులో పెట్టుకోవాలి. ఎయిడ్స్ అదుపునకు వివాహబంధం బయట సెక్సులో కండోమ్స్ వాడకం, సరిగా శుభ్ర పరిచిన లేదా డిస్పోజబుల్ సిరింజిలు, సూదులు, కత్తులు, బ్లేడ్లు వాడకం వంటి వాటిని గురించి విస్తృత ప్రచారం చెయ్యాలి. ఆ విధంగా యువత తమను తాము ఎయిడ్స్ వ్యాధి నుండి రక్షించు కోవడమే కాక సమాజం పట్ల తమ బాధ్యతను నెర వేర్చిన వారవుతారు.

**డా. యనమదల మురళీకృష్ణ, ఎమ్.డి.,**